# వినతిపత్రం

శ్రీయుతగౌరవనీయులైన TSERC సెక్రటరీ గారికి నమస్కరిస్తూ వ్రాయునది ఏమనగా

అయ్యా !

విషయం:

జన ఆవాసల మధ్య ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించుట గూర్చి అర్జీ.

మేము సాలాపూర్ గ్రామ ప్రజలము అయిన మేము. తమరితో మనవి చేయునది ఏమనగా గత 30 సం,, ల నుండి ప్రజలు నివసించే ఇళ్ళ మధ్యన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నది (పల్లు మార్లు సందర్భాలలో, మేకలు, పశువులు, విద్యుత్ ఘాతం జరిగింది. అదే విధంగా ఇంటి పై కప్పు మీది నుండి "మెయిన్ వైర్" వెళ్లడం ద్వారా ఆ వైర్ల క్రింద ఉన్న ఇంటిలోని వస్తువులు అలాగే వ్యక్తులకు షాక్ గురి అవడం జరిగింది. అలాగే ఆ ట్రాన్స్‌ఫార్మర్ దళిత వాడ లో ఉన్నది. వారు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఆ స్థలంను నిర్మాణం కొరకు వినియోగం చేయాలి వారు పల్లు మార్లు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ గారికి. విన్నవించుకోవడం జరిగింది. DE, ADE, SE కి. విన్నవించడం జరిగింది కాని ఇప్పటి వరకు తొలగించలేదు, మా ఊరి గ్రామపంచాయతీ లో లోటు బడ్జెట్ ఉండటం ద్వారా భారతీయ కిసాన్ సంఘ్ నుండి. పలుమార్లు పాలకుర్తి ERC, మరియు జనగాం ERC, మీటింగ్ లో విన్నవించుకోవడం జరిగింది ఇప్పటికి ఎలాంటి స్పందన రాలేదు.

ADE/RAE
CB


పేరు: బొట్ల శ్రీధర్
తండ్రిపేరు: సోమనాథం
సెల్ నంబర్: 6302844040
గ్రామం: సాలాపూర్
మండలం: పాలకుర్తి
జి,, జనగాం.
Pincod: 506302

తేది:17.06.2020
గ్రా॥ శాతాపురం

శ్రీయుత గౌరవనీయులైన
T.S. NPDCL, A.E. పాలకుర్తి గార్కి
నమస్కరించి వ్రాయునది,

ఆర్యా!

**విషయం:** శాతాపురం గ్రామంలో గల SS-1 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరియు 11 కె.వి. విద్యుత్ వైర్లతో మాయొక్క ఇండ్ల పై తాకూతు ప్రమాదం జరుగుచున్న ఇట్టి ట్రాన్స్‌ఫార్మర్ వేరొక చోటుకు మార్చుట గూరించి.

పై విషయానుసారముగా తమతో మనవి చేయునది ఏమనగా, మేము అనగా శాతాపురం గ్రామస్తులము తెలియజేయునది ఏమనగా, మా గ్రామంలో గల SS-1 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, 11 కె.వి. విద్యుత్ వైర్లతో పాటు యల్.టి. లైన్ విద్యుత్ వైర్లు మరియు సింగల్ ఫేస్ యల్.టి. లైన్ వైర్లు మా ఇండ్లపై తాకుతూ గాలి దుమారం వచ్చినప్పుడు మరియు ప్రస్తుతం వర్షకాలం కావడం మాయొక్క ఇండ్లు షాక్ షర్క్యూట్ కు గురౌచున్నవి. మరియు అనేక సార్లు ఎర్త్ వైర్లకు కరెంట్ పాసై, మేకలు, గొర్లు, మరియు మాయొక్క పశువులు చాల సార్లు చనిపోయిన సందర్భాలు తమరికి మరియు మాయొక్క లైన్ మెన్ గారికి తెలియపర్చినాము.

ఇట్టి ట్రాన్స్‌ఫార్మర్ వల్ల సుమారు 10 కుటుంబాలు నిద్రలేని రాత్రులు గడుపుచున్నాము. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ గారికి స్వయంగా 30 రోజుల ప్రణాళికలో మా గ్రామాన్ని సంధర్శించినప్పుడు సూయించిన్నాము. మరియు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రివర్యులు గారి దృష్టికి కూడా తెలియపర్చినాము.

ఇట్టి ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా మా గ్రామ ప్రజలకు ప్రమాదకరంగా కల్గియున్నది. కావున ఇట్టి ట్రాన్స్‌ఫార్మర్ ను వేరేచోటికి మార్చగలరని మాయొక్క మనవి.

<u>దీని ప్రతులు:-</u>

1. T.S. NPDCL, D.E. జనగామ గార్కి
2. T.S. NPDCL, A.D. పాలకుర్తి గార్కి

సమర్పించనైనది.

ఇట్లు
తమ విధేయులు
శాతాపురం గ్రామ ప్రజలు
మం॥పాలకుర్తి,జిల్లా॥జనగామ.

సర్పంచ్
గ్రామ పంచాయితీ శాతాపురం
మం॥ పాలకుర్తి, జి॥ జనగామ

ఉప సర్పంచ్
గ్రా.పం. శాతాపురం,
పాలకుర్తి, జి॥ జనగామ

Youth Faith Reddy

(1) P. Prashanth 17/06/2020

(2) P. ఉప్పలయ్య

P బాలు

K యల్లయ్య

G. Ravi

P. యాకన్న

G. యల్లయ్య